అక్రమ నిర్మాణాల కూల్చివేత

బోయిన్‌పల్లి సెంటర్ పాయింట్ చౌరస్తా వద్ద అక్రమ నిర్మాణాల కూల్చివేతలను పర్యవేక్షిస్తున్న ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, ఏసీపీ శంకర్‌రాజు

బొల్లారం, డిసెంబర్ 5: బోయిన్‌పల్లి సెంటర్ పాయింట్ నుంచి బాపూజీనగర్ వరకు ప్రధాన రహదారులలో అక్రమ నిర్మాణాలను గురువారం రాత్రి కంటోన్మెంట్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు జేసీబీ సహాయంతో కూల్చి వేయించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ.. తాడుబంద్ చౌరస్తా నుంచి సెంటర్ పాయింట్ మీదుగా బాపూజీ నగర్‌కు వెళ్లే రోడ్లను ఆక్రమించి చేపట్టిన అక్రమ వ్యాపార సముదాయాలను తొలగించినట్లు తెలిపారు. గత కొన్నాళ్లుగా కొందరు రోడ్లకు ఇరువైపులా అక్రమంగా నిర్మాణాలు చేపట్టి వ్యాపారాలు చేస్తుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతున్నదని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో వాహనదారులు, పాదాచారులకు ఇబ్బంది కలగకుండా కఠినంగా వ్యవహరిస్తున్నట్లు డీసీపీ తెలిపారు.

హీరో అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేయాలి

చిక్కడపల్లి, డిసెంబర్ 5 : ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగి మహిళ మృతికి కారణమైన పుష్ప-2 సినిమా హీరో అల్లు అర్జున్‌తోపాటు మరికొందరిపై చట్ట రీత్యా కేసులు నమోదు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అన్నారు. ఈ మేరకు గురువారం సుధాకర్, పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.విజయ్, మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యమునాగౌడ్ హీరో అల్లు అర్జున్‌తోపాటు కారకులపై చర్యలు తీసుకోవాలని చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మృతిరాలి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

పేదలకు అండగా ఉంటా..

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్
- మంత్రులతో కలిసి 'డబుల్' లబ్ధిదారులకు ఇండ్ల పట్టాల పంపిణీ

చిక్కడపల్లి, డిసెంబర్ 5 : ముషీరాబాద్ నియోజకవర్గం కవాడిగూడ డివిజన్ లాల్‌బహదూర్ నగర్ బస్తీకి చెందిన 37మంది డబుల్ బెడ్రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు గురువారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజవర్గంలోని పేదలకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో కవాడిగూడ కార్పొరేటర్ రచ నశ్రీ, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పల్లాల శ్యామ్‌యాదవ్, ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

హరినగర్‌లో సమస్యలను పరిశీలిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

సమావేశంలో మాట్లాడుతున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, చిత్రంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ అనుదీప్ తదితరులు

హరినగర్‌లో ఎమ్మెల్యే పర్యటన

ముషీరాబాద్ : రాంనగర్ డివిజన్ హరినగర్‌లో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ గురవారం పర్యటించారు. స్థానికంగా చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనుల కారణంగా తాగునీరు లీకేజీ అవుతుందని స్థానికులు ఫిర్యాదులు పాల్గొన్నారు.

హరినగర్‌లో ఎమ్మెల్యే పర్యటన

ముషీరాబాద్ : రాంనగర్ డివిజన్ హరినగర్‌లో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ గురవారం పర్యటించారు. స్థానికంగా చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనుల కారణంగా తాగునీరు లీకేజీ అవుతుందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో ఎమ్మెల్యే జలమండలి, జీహెచ్ ఎంసీ అధికారులతో కలిసి హరినగర్‌లో పర్యటించారు. డ్రైనేజీ, తాగునీటి లీకేజీ సమస్యలను పరిష్కరించిన తర్వాతే రోడ్డు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జల మండలి డీజీఎం మోహన్‌రాజ్, జీహెచ్ఎంసీ డీఈ గీత, ఏఈ మురళి పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

- సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బన్సీలాల్‌పేట్, డిసెంబర్ 5 : బస్తీల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టేలా అధికారులు పర్యవేక్షించాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. వివిధ శాఖల అధికారులతో కలిసి గురువారం బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని బండమైసమ్మనగర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీ, డీ-క్లాస్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బండమైసమ్మనగర్, డీ-క్లాస్‌లో రూ.71 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లు రాబోయే 30 ఏండ్ల వరకు ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. రోడ్ల నిర్మాణం చేపట్టక ముందే డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ల కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వానాకాలంలో ఎగువ నుంచి వరద నీరు వస్తున్నందున ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఇంకుడు గుంతలు నిర్మించా లని అన్నారు. ఖాళీ స్థలంలో స్థానికులు వ్యర్థాలను వేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని, నివారణకు తగిన చర్యలు తీసుకోవా లని ఆయన అధికారులకు సూచించారు. బల్దియా, జలమండలి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఎమ్మెల్యే వెంట బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత, డీసీ సమ్మయ్య, డీఈఈ ఆంజనేయులు, బన్సీలాల్‌పేట్ సేవా సంఘం అధ్యక్షుడు మోహన్‌రావు, కార్యదర్శి రంగారావు, బీఆర్ఎస్ నాయకులు కే.లక్ష్మీపతి, వెంకటేశన్‌రాజు, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బండమైసమ్మనగర్ బస్తీలో రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బీఆర్ఎస్ నాయకుడికి తలసాని పరామర్శ

అమీర్‌పేట్, డిసెంబర్ 5: బీఆర్ఎస్ నాయకుడు, అమీర్‌పేట్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉత్తమ్‌కుమార్ రాజ్‌పురోహిత్ ఇంట గురువారం విషాదం చోటుచేసుకుంది. ఉత్తమ్‌కుమార్ కోడలు సుమిత్ర హఠాన్మరణం చెందడంతో ఆయనతోపాటు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు దాడి ప్రవీణ్‌రెడ్డి, కూతురు నర్సింహ, కట్టా బలరామ్ తదితరులు ఉన్నారు.

7న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి

- ఆటో, క్యాబ్ డ్రైవర్ల సంఘాల జేఏసీ పిలుపు

సికింద్రాబాద్, డిసెంబర్ 5: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో, టాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు ఇచ్చిన హామీల అమలు కోసం ఈనెల 7న చేపట్టిన రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని డ్రైవర్ల సంఘాల జేఏసీ పిలుపునిచ్చింది. చలో హైదరాబాద్‌కు వేలాదిగా తరలిరావాలని తెలంగాణ సంఘం జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. గురువారం వారు రాష్ట్ర బంద్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో ఆటో, టాక్సీ, క్యాబ్ డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. తమ సమస్యలు పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటోమీటర్ చార్జీలు పెంచి, ఇతర జిల్లాల ఆటోలు హైదరాబాద్ నగరంలోకి రాకుండా నిషేధించాలన్నారు. ఆటోడ్రైవర్లకు ఏడాదికి రూ.12వేలు ఇస్తామని ప్రకటించి ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. అదేవిధంగా ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పి మరిచిపోయారని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సు ఫ్రీ సౌకర్యం కల్పించడంతో ఆటో డ్రైవర్లకు జీవనోపాధి దెబ్బతిన్నదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, రవాణా మంత్రి ఆటోడ్రైవర్లను ఆదుకుంటామని చెప్పి 12 నెలలు గడుస్తున్నా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కార్యక్రమంలో డ్రైవర్ల సంఘం నాయకులు ఎండీ ఉమర్ ఖాన్, కే. బాబు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను విడుదల చేస్తున్న డ్రైవర్ల సంఘం నాయకుడు ఎండీ ఉమర్‌ఖాన్ తదితరులు

తెలంగాణ ఉద్యమకారుడికి సత్కారం



మహ్మద్ యాసీన్‌ను సత్కరిస్తున్న మాజీ హోంమంత్రి మహమూద్ అలీ

బొల్లారం,డిసెంబర్ 5: బీఆర్ఎస్ అధినేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన పలువురిని దీక్షా దివస్ వేడుకల్లో భాగంగా ఘనంగా సత్కరిస్తున్నారు. గురువారం మాసాబ్ ట్యాంకు కన్వెన్షన్ హాల్‌లో కంటోన్మెంట్ రెండో వార్డుకు చెందిన బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ యాసీన్‌ను మాజీ హోంమంత్రి మహమూద్ అలీ శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఆయన పోరాట స్ఫూర్తిని కొనియాడారు.

నాగేశ్వర్‌రావుకు జీవన సాఫల్య పురస్కారం

ముషీరాబాద్, డిసెంబర్ 5: భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబీసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో గురువారం ఘంటసాల వెంకటేశ్వర్‌రావు జీవన సాఫల్య పురస్కార ప్రదానోత్సవం జరిగింది. ప్రముఖ గాయకుడు సీహెచ్ త్రినాథరావు ముఖ్య అతిథిగా పాల్గొని గాయకుడు పేరి నాగేశ్వర్‌రావుకు ఘంటసాల జీవన సాఫల్య పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా త్రినాథరావు మాట్లాడుతూ.. ఘంటసాల పాటల అనుకరణలో పేరి నాగేశ్వర్‌రావు మేటి అని కొనియాడారు. కార్యక్రమంలో కేవీ రమణారావు, ప్రసన్న, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు దోహదం

బేగంపేట్ డిసెంబర్ 5: కాలనీల్లో ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఉత్తర మండలం డీసీపీ సాధనరష్మీ పెరుమాళ్ అన్నారు. గురువారం బేగంపేట్ డివిజన్‌లోని మోతీలాల్‌నెహ్రూనగర్, ఎస్‌బీఐ కాలనీల్లో 27 సీసీ కెమరాలను ఏర్పాటు చేశారు. కాలనీ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సీసీ కెమెరాలను డీసీపీ సాధనరష్మీ బేగంపేట్ ఏసీపీ గోపాలకృష్ణతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. సీసీ కెమెరాలు నేరస్తులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో బేగంపేట్ ఇన్‌స్పెక్టర్ రామయ్య, ఎస్ఐలు శ్రీధర్, కాలనీ అధ్యక్షులు రవీంద్ర, జయశ్రీ, విశాల్ సుదం, చంద్రశేఖర్, అమిత్, తదితరులు పాల్గొన్నారు.

మోతీలాల్‌నెహ్రూనగర్‌లో సీసీ కెమెరాలను ప్రారంభించిన డీసీపీ సాధన రష్మీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కాలనీవాసులు

అయ్యప్ప స్వామి మహా పడిపూజ

ముషీరాబాద్, డిసెంబర్ 5: ముషీరాబాద్ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం గురుస్వామి చిరంజీవి గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ గ్రేటర్ నేత ఎంఎన్ శ్రీనివాస్‌రావు, నందికంటి గోపాల్, దేవరాజ్, రాజ్‌కుమార్ తదితరు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

అవగాహన కార్యక్రమంలో బేగంపేట టీటీఐ ఏసీపీ వెంకటేశ్వర్లు

అంబర్‌పేట, డిసెంబర్ 5 : ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏసీపీ ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. హైదరాబాద్ సీపీ సి.వి.ఆనంద్, ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం డీడీ కాలనీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులకు ' రోడ్డు ప్రమాదాలు.. నివారణ' పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏసీపీ మాట్లాడుతూ.. ఎక్కువగా యువత ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, రాంగ్‌రూట్, సిగ్నల్ జంపింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే జరిమానా, మూడు నెలల జైలు శిక్ష విధిస్తారని పేర్కొన్నారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, వెనుక వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలన్నారు. బేగంపేట టీటీఐ ఇన్‌స్పెక్టర్ వి.రాచందర్ మాట్లాడుతూ.. మోటార్ వెహికల్ చట్టం ప్రకారం రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తే ఆరు నెలల వరకు జైలుశిక్ష లేదా రూ.1000 జరిమానా.. రెండూ విధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు, ప్రిన్సిపాల్ సంజయ్ ఠాకూర్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ రచన, పునీత్, సిబ్బంది, ట్రాఫిక్ ఎస్సై వీర మల్లయ్య, అయాన్, కృష్ణ, హీరో మోటోకార్ప్ ప్రైవేట్ లిమిటెడ్ సూపర్‌వైజర్ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

డిజిటల్ మార్కెటింగ్‌లో విస్తృత అవకాశాలు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 5: విద్యార్థులకు డిజిటల్ మార్కెటింగ్ రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలున్నాయని బయోలాజికల్ ఈ లిమిటెడ్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్ విజయ్ అమృత్‌రాజ్ అన్నారు. ప్రస్తుతం డిజిటల్ మార్కెటింగ్ అతి వేగంగా విస్తరిస్తున్నదని, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా రంగాల్లో సృజనాత్మక నైపుణ్యాలు కలిగిన వారు ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఆయన పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలో 'కార్పొరేట్ కమ్యూనికేషన్స్ ఇన్ మల్టీ నేషనల్ కంపెనీస్' అనే అంశంపై జరిగిన సెమినార్‌లో విజయ్ అమృత్‌రాజ్ పాల్గొని మాట్లాడారు. ఏదైనా ఒక కంపెనీ కీర్తిని ఆన్‌లైన్‌లో మేనేజ్ చేయడం సవాల్ వంటిదని అన్నారు. స్మార్ట్‌ఫోన్‌లు, సోషల్ మీడియా ఆవిర్భావం తరువాత ఇది మరింత క్లిష్టంగా మారిందన్నారు. కంపెనీ కీర్తిని మేనేజ్ చేసేందుకు నిరంతర పనిలో నిమగ్నమవడంతో పాటు స్థిరమైన కమ్యూనికేషన్ అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియాలో ఏదైనా బ్రాండ్‌కు సంబంధించిన ప్రస్తావనను పర్యవేక్షించే 'మెల్ట్ వాటర్'వంటి టూల్స్ అందుబాటులో ఉన్నప్పటికీ, అది క్లిష్టమైనదని చెప్పారు. ఎయిర్‌టెల్, టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్‌లో తన ఉద్యోగ అనుభవాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. జర్నలిజం విభాగం హెడ్ డాక్టర్ టి. సతీశ్‌కుమార్ పాల్గొన్నారు.

విజయ్ అమృత్‌రాజ్‌ను సన్మానిస్తున్న జర్నలిజం కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

ప్రపంచ నేల దినోత్సవం

అమీర్‌పేట్, డిసెంబర్ 5 : టీజీపీసీబీ ఆధ్వర్యంలో ప్రపంచ నేల దినోత్సవాన్ని గురువారం పాతబస్తీ షంషేర్ గంజ్‌లోని శారద జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. టీజీపీసీబీ పర్యావరణ అవగాహన విభాగం పీవో బీ. నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమినార్‌లో భూసార పరిరక్షణ ప్రాముఖ్యత, భూమి క్షీణత, పర్యావరణ ఆరోగ్యంలో నేల పాత్ర, నేల ఆరోగ్యంపై పట్టణీకరణ ప్రభావాన్ని తగ్గించే మార్గాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రపంచ కాలుష్యం, వ్యర్థాల నిర్వహణ, నేల క్షీణత, కోత, కాలుష్య కారకాల నుంచి నేలను సంరక్షించే అంశాలపై విద్యార్థులకు క్విజ్ పోటలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.పద్మావతి, ఎస్. లలిత తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు

మెహిదీపట్నం : డివిజన్‌లో వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా సిబ్బంది రోడ్ల మరమ్మతులు చేపడుతున్నారు. గుంతలను పూడ్చేందుకు సర్కిల్ -12 అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. బీటీ రోడ్ల గుంతలకు గురువారం మరమ్మతులు చేపట్టారు.

కలుషిత నీటి సమస్యను పరిష్కరిస్తాం..

దూద్‌బావి పార్థిబస్తీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సునీత

అడ్డగుట్ట, డిసెంబర్ 5 : కలుషిత నీటి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని మెట్టుగూడ కార్పొరేటర్ ఆర్. సునీత అన్నారు. దూద్‌బావి పార్థిబస్తీలో కలుషిత నీరు సరఫరా అవుతుందని సమాచారం అందడంతో ఆమె అధికారులతో కలిసి గురువారం బస్తీలో పర్యటించారు.రెండు, మూడు రోజుల్లో పైపులైన్ మార్చి కలుషిత నీటి సమస్య లేకుండా చూస్తానని కార్పొరేటర్ బస్తీవాసులకు హామీ ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సికింద్రాబాద్‌లో 'విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక'

బన్సీలాల్‌పేట్, డిసెంబర్ 5 : విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలు పరిష్కారం కాకపోతే తమ ఫోరంను సంప్రదించి తగిన న్యాయం పొందవచ్చునని సీజీఆర్ ఫోరం చైర్‌పర్సన్ బి.లలిత అన్నారు. గురువారం సికింద్రాబాద్ సర్కిల్, ప్యారడైజ్ డివిజనల్ ఇంజినీర్ కార్యాలయం వద్ద ఫోరం ఆధ్వర్యంలో 'ప్రత్యేక కోర్టు' నిర్వహించారు. సీజీఆర్ఎఫ్ సభ్యులు టెక్నికల్ కె.శోభారాణి, ఇండిపెండెంట్ సభ్యుడు వి.అనిల్‌రెడ్డి పలువురు వినియోగదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫోరం చైర్‌పర్సన్ బి.లలిత మాట్లాడుతూ.. విద్యుత్ సరఫరాలో అంతరాయం, హెచ్చు తగ్గులు, మీటర్లు, బిల్లుల సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్, కేటగిరీల మార్పు, ఇతర సమస్యలకు సంబంధించి వినియోగదారులు తమ ఫోరంను ఆశ్రయించవచ్చన్నారు. ఆన్‌లైన్, ఈమెయిల్, పోస్ట్ లోనూ ఫిర్యాదులు పంపవచ్చని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ గోపయ్య, డీఈలు సీహెచ్ బ్రహ్మానందం, రమణారావు, ఏడీఈలు దుర్గాప్రసాద్, మహేశ్ కుమార్, రమణయ్య, ఆదినారాయణ, పద్మారావునగర్ ఏఈ వీబీ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

సీజీఆర్ ఫోరం చైర్‌పర్సన్ లలితకు ఫిర్యాదు అందజేస్తున్న విద్యుత్ వినియోగదారులు

నాలా పూడికతీత పనుల పరిశీలన

వారాసిగూడలో నాలా పనులపై వాటర్‌వర్క్స్ అధికారితో చర్చిస్తున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, డిసెంబర్ 5: సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని వారసిగూడ కాకతీయ హైస్కూల్ వద్ద జరుగుతున్న డ్రైనేజీ పూడికతీత పనులను గురువారం కార్పొరేటర్ హేమ పరిశీలించారు. నాలాలోని మురుగు నీరు ఓవర్ ఫ్లో కాకుండా ఎప్పటికప్పుడు మట్టిని తీయిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్పొరేటర్ వెంట వాటర్ వర్క్స్ మేనేజర్ కుశాల్ తదితరులు ఉన్నారు.

పీఎల్ సంజీవరెడ్డి స్మారక పురస్కారం

ఏపీ తొలి డీజీపీ వెంకటరాముడును పురస్కారంతో సత్కరిస్తున్న మాజీ గవర్నర్ పీఎస్ రామ్మోహనరావు

ముషీరాబాద్, డిసెంబర్ 5: రసమయి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో గురువారం చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో డాక్టర్ పీఎల్ సంజీవరెడ్డి స్మారక పురస్కార ప్రదానోత్సవం జరిగింది. తమిళనాడు మాజీ గవర్నర్ పీఎస్ రామ్మోహనరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ఏపీ తొలి డీజీపీ జాస్తి వెంకటరాముడుకు పీఎల్ సంజీవరెడ్డి స్మారక పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంజీవరెడ్డి నిస్వార్థ సేవా పాలనాదక్షుడని, సృజనాత్మక ఆలోచనా పరుడని కొనియాడారు. ఆచార్య కొలకలూరి ఇనాక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, నరసింహప్ప, రసమయి సంస్థ నిర్వాహుడు డాక్టర్ ఏకే రాము, సందీప్‌కృష్ణ పాల్గొన్నారు.

స్వచ్ఛంద దినోత్సవం.. కార్మికులకు సన్మానం

గోల్నాక : స్వచ్ఛంద దినోత్సవం సందర్భంగా సేవా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. గురువారం గోల్నాకలో సేవా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అడిషినల్ డీసీపీలు వెంకట రమణ, నర్సయ్య, ఏఎంహెచ్‌వో హేమలత, హైకోర్టు న్యాయవాది జీఎల్ నర్సింహ హాజరై.. పారిశుధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, ప్రవీణ్, కిశోర్, పాండు రంగం, టింకు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that, my client intends to purchase the below mentioned schedule of property from its present owner Smt. Nitya Vadlani, D/o. V.Venkateswara Rao, Aged about 46 yrs., R/o. H.No. 32-15-104, Flat No. F5, Classic Towers, Ratnamamba Street, Moghalraj puram, Vijayawada (Urban), N.T.R. Andhra Pradesh.

If anybody is having any sort of claim/rights / interest / disputes or any objections for the above intended sale transaction, he/she/they may contact the undersigned with documentary proof substantiating his / her / their objections / claims / details of disputes within SEVEN (7) DAYS from date of this publication, failing which, it shall be construed that there are no claims of any sort over the below said property and my client will proceed to complete the sale transaction. Any claims thereafter shall not be entertained.

SCHEDULE OF PROPERTY

All that the Flat bearing No. 303 on Third Floor, having plinth area of 845 Sq.Feet together with undivided share of Land admeasuring 33.00 Sq.Yds., constructed on the premises bearing No. 9-1-92 (Old No. 9-1-88) and the premises bearing No. 9-1-91/1, known as Sri Raghav Apartments, situated at Sarojini Devi Road, Secunderabad, Hyderabad, Telangana.

Sd/- P.VENKATA KUMAR, Advocate
H.No. 12-11-1580, Boudha Nagar, Warasiguda, Secunderabad- 500 061,
Mobile No: 9848049597.